## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి




స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 11/అక్షరం లీగల్ న్యూస్ – ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11 సందర్భంగ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచ లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా , కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య, సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో టీచర్ ఓరియంటేషన్ క్లాసులు.



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 11/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల యందు టీచర్ ఓరియంటేషన్(సంకుల సాయి వర్గ) నిర్వహించినట్లు పాఠశాల ప్రధాన ఆచార్యులు గుడికందుల సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను విద్యార్థులకు సులభమైన అయిన పద్ధతిలో బోధించే కొరకు విద్యాబోధనలో వివిధ రకాల మేలుకొలను గురించి ఓరియంటేషన్ నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల సర్వంగిన వికాసం కొరకు దోహదపడే శారీరక యోగ భౌతిక అంశాలతో కూడా శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట, వీణవంక, ఆవాస పాఠశాల ఆచార్యులు, పోల్సాని సుధాకర్ రావు, జోగు మల్లేశం, ఆచార్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో యువకుడి మిస్సింగ్ కేసు నమోదు



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 11/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన తాటికంటి నాగరాజు (28) తేదీ 10 -10 -2025(శుక్రవారం) రోజు నుండి ఆచూకీ తెలవడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్ లో యువకుడి తండ్రి తాటి కంటి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## టీమిండియా భారీ స్కోరు..

### 578-5 వద్ద తొలి ఇన్నింగ్ డిక్లేర్

- సెంచరీలతో అదరగొట్టిన జైస్వాల్, గిల్!

తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా రెండో టెస్టులోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. శనివారం రెండో రోజు ఆటముగిసే సరికి వెస్టిండీస్ 43 ఓవర్లలో నాలుగు వికెట్లకు 140 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఆలిక్ అతనాజ్ (41) టాప్ స్కోరర్ గా నిలిచాడు. క్రీజులో షాయ్ హెూప్ (31 బ్యాటింగ్), వికెట్ కీపర్ బ్యాటర్ టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) ఉన్నారు. ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్ నిలిచింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజాకు మూడు వికెట్లు దక్కాయి. కుల్దీప్ యాదవ్ కు ఒక వికెట్ దక్కింది.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలి

**సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్. డిమాండ్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 11/అక్షరం న్యూస్ –:స్కిల్డ్ పేమెంట్ తీసుకుంటు వివిధ డిపార్ట్ మెంట్ లలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ వర్తింపు చేసి న్యాయం చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కు జీతం తో సంబంధం లేకుండా ఈ ఎస్ ఐ అమలుకు చర్యలు తీసుకోవాలని శనివారం సివిల్ జెనరల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్ రమేష్ మాట్లాడుతూ ఈ ఎస్ ఐ అమలు కోసం సిఐటియు, మరియు వివిధ కార్మిక సంఘాల నేతృత్వంలో జరిగిన పోరాటం వల్ల ఈఎస్ఐ సౌకర్యం సాధించుకోగలిగామని భూక్య రమేష్ అన్నారు. వివిధ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు జీతంతో సంబంధం లేకుండా ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

పదిమంది లోపు ఉన్న కాంట్రాక్టు కార్మికులతో పని చేయిస్తున్న కాంట్రాక్టర్ లకు అర్హత లేదని నిబంధనలను తొలగించాలనీ ఆయన కోరారు. ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు ఇటువంటి ఆటంకపరమైన నిబంధనలు చేర్చడం వల్ల కాంట్రాక్టు కార్మికులు అనేక సమస్యలకు లోనవుతారని ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం లాభాలు తెచ్చిపెడుతున్న అభివృద్ధిలో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగుందన్నారు వారి శ్రమను గుర్తించి జీతంతో సంబంధం లేకుండా స్కిల్డ్ ,అన్ స్కిల్డ్ , సెమి స్కిల్డ్ ఆధారంగా వేతనాలు తీసుకుంటున్న వారందరికీ ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సూరం లెనిన్, వెంకటేష్ పాల్గొన్నారు.

# కార్మికుల ప్రధాన సమస్యల పై సీఎన్ఎండి ని కలిసినా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్



హైద్రాబాద్ / అక్టోబర్ 11/అక్షరం న్యూస్ –

హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ ఎన్ .బలరాం ని, మరియు డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు ని కలిసిన ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మరియు జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, కలిసి సింగరేణి ప్రధాన సమస్యల మీద మాట్లాడడం జరిగింది, ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కి సంబంధించిన మెడికల్ ఫిట్ అయిన కార్మికులకి వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇస్తామని తెలిపారని మరియు మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని, మరియు మారుపేర్ల సమస్య మీద సానుకూలంగా స్పందించారని మరియు ట్రాన్స్ఫర్ ల గురించి మ్యూచువల్ ట్రాన్స్ఫర్ అయితే వెంటనే చేస్తామని అన్నారని మరియు మిగతా ట్రాన్స్ఫర్ల విషయంలో మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ప్రకారం ట్రాన్స్ఫర్లు చేస్తామని అన్నారని మరియు క్లర్కులకు సంబంధించిన రిక్రూట్మెంట్ పరీక్ష పెట్టి త్వరగా పూర్తి చేయాలని మరియు మైనింగ్ స్టాఫ్ ట్రేడ్మెన్స్ మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్ లో సూటబుల్ జాబు ఇస్తామని తొందరలో సర్కులర్ రిలీజ్ చేస్తామని అన్నారని, డిస్మిస్ అయిన కార్మికులకు ఒక అవకాశంగా తిరిగి వీధిలోకి తీసుకోవాలని అన్నామని , సమస్యల పైన సానుకూలంగా స్పందించిన సీఎన్ఎండి మరియు డైరెక్టర్ పా త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మరియు జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.

# బిజిగిరి షరీఫ్ పల్లె దవాఖానను సందర్శించిన నేషనల్ క్వాలిటీ సర్వీస్ సభ్యులు



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 11/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ పల్లె దవాఖానను నేషనల్ క్వాలిటీ సర్వీస్ అసెస్మెంట్ టీం సందర్శించి జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నాణ్యత ప్రమాణాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయుష్ ఆరోగ్యం మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ పల్లె దవాఖాన లో ప్రజల కోసం ఏర్పాటుచేసిన సర్వీసులను వివరించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు మందుల పంపిణీ విధానాన్ని పరిశుభ్రత గురించి సిబ్బంది తీసుకుంటున్న చర్యలను వివరించారు. మండలంలోని అన్ని సబ్ సెంటర్లో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ టీం అజయ్ సింగ్ సేకలత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, బిజిగిరి షరీఫ్ డాక్టర్ కార్తీక్, ఆర్ బి ఎస్ కే డాక్టర్ మొగిలి, హెల్త్ హెడ్యూటర్ మోహన్ రెడ్డి, టెక్నికల్ మేనేజర్ సాగర్, ఎం పి హెచ్ ఎస్ సదానందం, ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏ నేమ్ లో శ్రీముఖ, తిరుమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ**



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 11/అక్షరం న్యూస్: గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని సిరిసేడు గ్రామంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్, హుజురాబాద్ ఏసిపి ఆదేశాల మేరకు ఉదయం గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ స్థానిక ఎస్ఐ గ్రామంలోని సీసీ కెమెరా ప్రాముఖ్యతను సైబర్ నేరాల పట్ల ప్రజలు ఈ విధంగా అప్రమత్తంగా ఉండాలని అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు స్పందించి గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటు కోసం అరవై వేల రూపాయలను అందించినట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజలు స్పందించి అందించిన నగదుతో రెండు రోజుల్లో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609